# <u>పత్రికా ప్రకటన</u>

**తేది.05.03.2018.**

## ఆటోలో మరిచి పోయిన బ్యాగ్‌ను దొంగిలించిన నిందితుని అరెస్ట్

***అతని వద్ద నుండి సుమారు రూ. 3 లక్షల 50 విలువ చేసే చోరీ సొత్తు స్వాధీనం***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు ది.05.03.2018వ తేది విజయవాడ, పటమట, ఈసేవ సెంటర్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఒక వ్యక్తిని గమనించిన సిసిఎస్ పోలీసు వారు అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితుడు ఆటోలో మరిచిన బ్యాగ్‌ను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో అతనిని అరెస్ట్ చేసి రూ.3 లక్షల 50 వేలు విలువ కలిగిన బంగారు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది

**<u>నిందితుల వివరాలు:</u>**

**1) విజయవాడ, పటమట లంకకు చెందిన ఇంకొల్లు అంకమరావు (35) (ఆటో డ్రైవర్)**

విచారణలో... పై నిందితుడు అగ్రిగొల్డులో పని చేసి మానివేసి ప్రస్తుతం సొంతంగా ఆటో నడుపుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆటో నడపగా వచ్చిన సంపాదన తన వ్యసనాలకు సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని ఈ క్రమంలో ది.22.02.2018వ తేది మధ్యహ్నం 12 గంటల సమయంలో అప్సరాథియేటర్ వద్దగల రాజగోపాలచారి వీధిలో ముగ్గురు ఆడవాళ్ళు ఒక మగమనిషి అయ్యప్పనగర్ వరకు కిరాయికి తన ఆటోను మాట్లడి ఎక్కగా వారిని అయ్యప్ప నగర్ వారి ఇంటి వద్ద దించి వారు వారితో ఉన్నటువంటి ఒక లగేజ్ బ్యాగ్‌ను మరిచిపోగా అది గమనించిన నిందితుడు ఆటోను అక్కడ నుండి వేగంగా వెళ్ళిపోయి బ్యాగ్‌ను చూడగా దానిలో బంగారు వస్తువులు గల ఒక కవరు ఉండటం గమనించి దానిని దొంగలించి ఆ మరుసటి రోజు గుంటూరు, అరండల్‌పేట వెళ్ళి తన స్నేహితుడు అయిన ఇ.పద్మాకర్ పేరుమీద కొన్ని బంగారు వస్తువులను మణిప్పురం ఫైనాన్స్‌లో తాకట్టుపెట్టడంజరిగింది.

ఈ క్రమంలో ఆటో గురించి ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసు వారికి పంపగా సి.సి.ఎస్ పోలీసు వారు అధునాతనమైన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నింధితుడిని గుర్తించడమైనది.

ఈ నేపథ్యంలో ది.5.03.18న విజయవాడ, పటమట, ఈసేవ సెంటర్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తూ మిగిలిన బంగారు వస్తువులను అమ్ముటకు ప్రయత్నిస్తుండగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసి, అతని వద్దనుండి రూ.3 లక్షల 50 వేలు విలువ చేసే బంగారపు సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--